క్లుప్తంగా

ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లోని వీర అభయాంజనేయ స్వామిని ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాజుగౌడ్, పప్పు పటేల్, సంతోష్‌గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న కోటిరెడ్డి

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, అందుకోసం ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులను వాడాలని లయన్స్ క్లబ్ హైదరాబాద్, పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లయన్ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ రైతు బజార్ స్నేహపురికాలనీ, పర్వత్‌నగర్‌లలో జరిగే వారాంతపు సంతలో జనుము బట్టతో తయారు చేసిన సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో క్యాన్సర్, గుండె నొప్పి వంటి వ్యాధులు వస్తున్నాయని, బట్టసంచులనే వాడాలని సూచించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న జల మండలి సిబ్బంది తదితరులు

మోతీనగర్: ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకున్నప్పుడే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని జల మండలి మూసాపేట డిప్యూటీ జనరల్ మేనేజర్ శివ అన్నారు. జల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్‌లో నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని స్థానికులతో కలిసి జల మండలి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడే ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ అన్విత్‌కుమార్, సిబ్బంది మొగులయ్య, మాధవరెడ్డి, స్థానిక నాయకులు సంజీవరెడ్డి, భిక్షపతిగౌడ్, సురేందర్‌రెడ్డి, కాశీనాథ్‌చారి, రాములు, లక్ష్మణ్, జితేందర్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



జితేందర్‌కుమార్

కుత్బుల్లాపూర్: ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..బీహార్‌కు చెందిన జితేందర్ కుమార్(27), సంగీత భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం ఆరు నెలల క్రితం నగరానికి వలసవచ్చి సుభాష్‌నగర్‌లో ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నారు. అయితే ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో మనస్తాపానికి గురైన జితేందర్‌కుమార్ ఈ నెల 21న ఎలుకలు మందు తాగి ఈ విషయాన్ని భార్యకు తెలిపాడు. వెంటనే అతన్ని సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అబద్ధాలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

కూకట్‌పల్లి: హామీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ రామ్‌నరేశ్ నగర్‌లో మాజీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమ పథకాల జాడలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినట్లుగా బడ్జెట్ తయారు చేశారని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, పార్టీలో చేరిన వారిలో వెంకటయ్య, అర్జున్ రెడ్డి, రాము, మహేశ్, ప్రతాప్‌రెడ్డి, చిట్టిబాబు, రాములు గౌడ్, మహేందర్, నరసింహ, రవీందర్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అల్లాపూర్ డివిజన్‌కు చెందిన రమణయ్యకు రూ. 1,10,000ల చెక్కును, మూసాపేట డివిజన్‌కు చెందిన గాడి మనోహరీకి, కేపీహెచ్‌బీకి చెందిన జ్యోతికి సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కృష్ణారావు

ఘనంగా ఈదమ్మ తల్లి బోనాలు

మూసాపేట: మూసాపేటలోని ధోబీఘాట్‌లో రజక సంఘం మూసాపేట ఆధ్వర్యంలో ఆదివారం ఈదమ్మ, ఎల్లమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, బాబురావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజల అనంతరం బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు నోముల సుందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.యాదగిరి, కోశాధికారి ప్రవీన్‌కుమార్, సలహాదారులు ఎన్. స్వామి, రాము, యాదయ్య, శంకర్, నరేశ్‌బాబు, శ్రీశైలం, రామకృష్ణ, బాబు, మల్లేశ్, రాజు, చిట్టు, కాంగ్రెస్ నాయకులు చున్ను పాషా, సచిన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



పీఆర్ నగర్‌లో.. నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్ తదితరులు



అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మోతీనగర్: మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. మహనీయులు కన్న కలలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

బాలానగర్: కూకట్‌పల్లి మండల పరిధిలోని శ్రీశ్రీనగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కె. మనోజ్‌చారి అధ్యక్షత వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ ఆదర్శాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉమారాణి, చంద్రమ్మ, రాములు, పెంటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఆల్విన్‌కాలనీ: మత్తుపదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నర్సింహులు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ శ్రీవీరాంజనేయ శివాలయ ప్రాంగణంలో ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌తో కలిసి కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. టెలిఫోన్ టవర్స్ వల్ల రేడియేషన్ ప్రభావంతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కాలనీ వాసులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలతో యువత పక్కదారి పడుతున్నారని వివరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. కాలనీల్లోని సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేసుకోవాలన్నారు. కాలనీలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు భగవంత్‌రెడ్డి, ధర్మారావు, శంకర్‌రెడ్డి, రాజు, కిరణ్, వెంకటేశ్, చారి, బాల్‌రెడ్డి, శ్రీలత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నర్సింహులు

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ జాగృతి ఫైన్ కాలనీలో ఆదివారం పర్యటించారు. వివిధ సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్‌కు వివరించారు. ప్రజా సమస్యలపై అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, విద్య, ఎల్ శ్రీనివాస్, శాలిని, ప్రసాద్, దీక్షిత్, గౌరిశంకర్, విష్ణుప్రియ, ప్రశాంత్, విజయశ్రీ, ప్రకాశ్, రమణ, పూర్ణల్, మురళి ప్రసాద్, భరత్, ఉషారెడ్డి, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సు పార్కింగ్ స్థలంలో అగ్నిప్రమాదం

- డీజిల్ నింపుతుండగా ప్రమాదం

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని కావేరి ట్రావెల్స్ బస్సు పార్కింగ్‌లో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. పార్కింగ్ స్థలంలో డీజిల్ ట్యాంకర్ స్టోర్ చేసుకుని పార్కింగ్‌లో ఉన్న బస్సులకు నిత్యం డీజిల్ నింపుతుంటారు. ఆదివారం బస్సులో డీజిల్ నింపుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. డీజిల్ ట్యాంకర్‌తో పాటు పక్కనే ఉన్న ఓ కారు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు స్పందించి వెంటనే బస్సులను దూరంగా తీసుకెళ్లడంతో పెనుప్రమాదం తప్పింది. కూకట్‌పల్లి, సనత్‌నగర్ అగ్నిమాపక కేంద్రానికి చెందిన రెండు వాహనాల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.



ఆహ్వానం అందజేత



గోపిశెట్టి నిరంజన్‌కు ఆహ్వానం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగానగర్‌లోని శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీన ఉగాది వేడుకలు, ఏప్రిల్ 6న సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం జరుగనుంది. బీసీ కమిషన్ చైర్ పర్సన్ గోపిశెట్టి నిరంజన్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం కలిసి ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాకారం బుచ్చయ్య, సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి, అనిల్‌కుమార్ ఆచార్యులు, దూడల జనార్దన్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



మియాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్, చందానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్, రెడ్డి కాలనీ, హెచ్ఎంటీ స్వర్ణపురి, దీప్తీశ్రీనగర్, శాంతినగర్, కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్, వేముకుంట, సత్య ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.3కోట్ల49లక్షల80వేలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్నస్వామి కల్యాణం





కల్యాణంలో పాల్గొన్న ఎంపీ రాజేందర్, ప్రత్యేక అలంకరణలో మల్లికార్జున స్వామి

మూసాపేట: మూసాపేటలోని మల్లికార్జున స్వామి ఆలయంలో కల్యాణోత్సవం మూసాపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, అలంకరణ, మల్లికార్జున స్వామి కల్యాణం, అగ్ని గుండాలు, బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, బాబురావు, బీజేపీ సీనియర్ నాయకులు రాజేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ ఆర్కె ఎల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కూకట్‌పల్లి: మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, శ్రీశ్రీనగర్‌లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరానగర్ వాసులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పట్టాల పంపిణీ, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, సీనియర్ నాయకులు రాజేశ్వరరావు, ఐలయ్యయాదవ్, యంజాల పద్మయ్య, శ్రీకర్‌రావు, నక్క అనిల్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని వడ్డేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్ భవనంలో యోగి వేమన ఫౌండేషన్, హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోట రాగసుమేధ, విజయ్‌కుమార్ హాజరయ్యారు.

జీఐఎల్‌టీలో లెక్చరర్ పోస్టులు భర్తీ

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్రంలో లెదర్ టెక్నాలజీలో ఏకైక పాలిటెక్నిక్ కళాశాలగా రాయదుర్గం గవర్నమెంట్ లెదర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(జీఐఎల్‌టీ) కొనసాగుతోంది. ఈ జీఐఎల్‌టీలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఐదు లెక్చరర్ పోస్టులను ఎట్టకేలకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసింది. జీఐఎల్‌టీలో 15 మంది లెక్చరర్లు, ప్రిన్సిపల్ ఉన్నారు. ఇటీవలే భర్తీ చేసిన ఐదు పోస్టులలో ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ నుంచి ముగ్గురు పూర్వ విద్యార్థులకు లెక్చరర్లుగా అవకాశం కల్పించారు.



పంచాంగం ఆవిష్కరణ

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి శాంతినగర్‌లోని భారత్ వికాస్ పరిషత్‌లో ఆదివారం శ్రీ వేద ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో వెంకటాచార్యులు రచించిన తెలుగు నూతన సంవత్సర విశ్వావసు నామ సంవత్సర పంచాంగంను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలచార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ హనుమంతరావు, అష్టవదాని శేఖరచార్యులు, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సింహాచార్యులు, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటపాపయ్య నగర్ కాలనీ అధ్యక్షుడిగా జనార్దన్‌రావు



సంక్షేమ సంఘం అధ్యక్షులు జనార్దన్‌రావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ వెంకటపాపయ్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా జూపల్లి జనార్దన్‌రావును కాలనీవాసులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా దేవేందర్‌రావు, కోశాధికారిగా నర్సింహులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనార్దన్‌రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ చిత్రిగడ్డ శివాలయంలో కార్పొరేటర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతనమైన శివాలయానికి ప్రహరీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని బస్తీ వాసులు కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్.. ప్రహరీ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, దామోదర్ వర్మ, గడ్డం నర్సింగ్‌రావు, రాజేష్, మధు, సూరి, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, చరణ్‌సింగ్, కుల్దీప్‌సింగ్, రఘు, అజయ్, స్వామి, గణేష్, మోహన్, శ్యామ్, చందర్ పాల్గొన్నారు.



పూజల అనంతరం బస్తీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

మహేశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన నేతలు

ఆల్విన్‌కాలనీ: రాష్ట్రంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించినందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్ ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హరిచరణ్, ప్రేమ్‌దాస్ గౌడ్, దాసుగౌడ్, పల్నాటి అశోక్, జితేందర్, శాలిని, నాగమణి, బానుయాదవ్, మునీశ్వర్‌రావు, పోతురాజు, భూషణం దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462